# కామాంధుడు

— భార్

సాయంకాలం 6 గంట లవుతుంది. బాగా చీకటిపడు తున్నది. ఊరిబయట ఇద్దరు వ్యక్తులు—లక్షి, వెంక న్నలు—వెళుతున్నారు. దూరంగా ఉన్న గుడిసెల్లోని గుడ్డి దీపాలు మిణుక్కు మిణుక్కుమని మెరుస్తున్నాయి.

"ఏం? వస్తున్నావు?" అంది లక్షి చిరునవ్వుతో.

"ఊహు! ఏమీ లేదు" అని సమాధానమిచ్చాడు వెంకన్న నీళ్లునములుతూ.

"ఏమీ లేదూ?" అని రెట్టించి అడిగింది లక్షి.

"నీకోసరమే!" అన్నాడు ధైర్యంతెచ్చుకొని వెంకన్న.

"ఇందికేనా! సరేలే పోదాం, రా!" అంది లక్షి అతని చెయ్యిపట్టుకొని.

గుడిసెలోపలికి వెళ్లుతుంటే ఒకపిల్లవచ్చి వెంకన్న పక్కనఉన్న లక్షిని "ఛీ! పాడుముండా!" అని తిట్టుతూ వెళ్లిపోయింది. గుడిసెలోపలికి ఇద్దరు పోయారు. వెంకన్న జేబులోంచి రూపాయినోటు తీసిఇచ్చాడు లక్షికి. దగ్గఱకి లాక్కుంటూ "నీ పేరు?" అని అడిగాడు వెంకన్న. "లక్షి" అని సమాధానం నవ్వుతూ, అతనిచేతుల్ను నొక్కుతూ చెప్పింది. "నిన్ను తిడుతుపోతున్న పిల్ల ఎవరు?" అని అడిగాడు వెంకన్న. "దాని సంగతి నీకెందుకు లెద్దూ!" అంటూ విసుక్కుంది. పోనిలే అంటూ వెంకన్న నులకమంచందగ్గరకి తీసుకుపోయాడు లక్షిని.

* * * *

వెంకన్న ఆపల్లెలోని చిన్నకాపు. పాతిక సంవత్సరాలు ఉంటాయి. చిన్నప్పుడు తన తల్లి తండ్రులు చచ్చిపోతే, ఈ ఊరికివచ్చి, పెద్దరైతులదగ్గఱ సేవచేసాడు ఇన్ని రోజులు. మెల్లిగా డబ్బు కూర్చుకొని ఒక అర ఎకరం పొలం కొనుక్కొని దున్నుకుంటూ బతుకుతున్నాడు. చిన్న మట్టికొంప కట్టుకొని ఉంటున్నాడు తను ఒక్కడూ. పట్టుదలగల మనిషి. అనుకున్నాడంటే ఆ పని అయితీరింది అన్న మాటే! చుట్ట కాల్చుకుంటూ బయట కూర్చున్నాడు. "కొంచము అన్నం ఉంటే వెయ్యి బాబు!" అని ఒక ముష్టిపిల్ల అరుస్తున్నది. "ఫో! దీపంపెట్టే చాలు, మీ గొడవ తయారవుతుంది" అని కసిరాడు వెంకన్న. ఒక్క నిట్టూర్పు విడిచిపోయింది ఆ ముష్టిది. మళ్ళీ మర్నాడు వచ్చింది ఆ ముష్టిది. పాపం! జాలిగలిగి కొంచము అన్నం పడేసాడు వెంకన్న. తన దీపం వెలుతురులో నిదానించి చూచాడు. మంచి యవ్వనంలో ఉంది అని గ్రహించాడు. మర్నాడురాత్రి ఒచ్చింది. అన్నము వేసాడు. పాపం ఆ ముష్టిది రోజూ వస్తుండేది. ఒకరోజు లోపలికి పిలిచి ఒకరూపాయి నోటు చేతికి ఇచ్చాడు. వణుకుతున్న చేతుల్లో తీసికొంది. మరుక్షణంలో ఆ నోటు మడిచి అతని మొహన్న విసిరి కొట్టి "ఛీ! వెధవ బ్రతుకు" అంటూ వెళ్లిపోసాగింది. వెంకన్న దాని చెయ్యి



పట్టుకొన్నాడు. వెంకన్నచెంప చెళ్లుమంది! దాంతో నిర్ఘాంత పోయి చెయ్యివదిలేసాడు. చెఱచెఱ వెళ్లిపోయింది అముషి పిల్ల! మళ్లా ఎప్పుడు అక్కడికి రాలేదు !

*  *  *  *

వెంకన్న అప్పుడప్పుడు లక్షిదగ్గఱికి వెళ్లుతుండేవాడు. ఒకసారి వెళ్లుతుంటే, గుడిసెలోంచి ఓపిల్ల బయటికిరావడం చూచాడు. "లక్షీ" అని మెల్లిగా పిలిచాడు. పలకలేదు ఆ పిల్ల దగ్గరకివెళ్లి చూచేటప్పటికి వెంకన్నకు గుండెలు ఆగి పోయెంత పని అయింది! ఆపిల్లే ముషిపిల్ల! తన్ను చెంప మీద కొట్టిపోయిన ముషిపిల్ల!

తన దారంబట పోయింది ఆ ముష్టిపిల్ల. వెంకన్న గుడిసెలోపలికి వెళ్లాడు. లక్షి నులకమంచంమీద పడుకొని ఉంది. పోయి మంచంమీద కూచున్నాడు.

"ఎవరు?" అంది లక్ష్మి.

"నేను! వెంకన్నని" అని సమాధానం చెప్పాడు వెంకన్న. ఇద్దరు హాయిగా ఆకాశవీధుల్లోని స్వర్గసీమల్లో విహరించారు విచ్చలవిడిగా.

"ఆపిల్ల ఎవరు? నీచెల్లెలా!" అన్నాడు వెంకన్న.

"ఏపిల్ల?" అంది ఆతృతతో లక్షి.

"ముష్టిఎత్తుకుంటుందే, అది!"

"చెల్లెలూకాదు, గిల్లెలూకాదు!"

"అయితే ఎవరు మరి?"

"ఎవరో లెద్దూ! నీకెందుకూ?" అని మూతిముడ్చు కుంది.

"కోపమా! అయితే పోనిలే" అన్నాడు లక్షి గడ్డంపట్టు కుంటూ.

"కోపం లేదు లే" అంది లక్షి నవ్వుతూ.

"ఆపిల్ల ఎవరో చెప్పవూ!" అన్నాడు లక్షిని దగ్గరికి లాక్కొని ముద్దుపెట్టుకుంటూ.

"అబ్బే! నాకు తెలిసినపిల్ల! నాగుడిసెకి అప్పుడప్పుడు వచ్చిపోతూవుంటుంది." అని చెప్పింది లక్షి. వెంకన్నని ఈ సమాధానం తృప్తిపఱచలేదు.

"అబద్ధాలు ఎందుకు చెప్తావు నాతో" అన్నాడు వెంకన్న సీరియస్‌గా.

"నమ్మితే నమ్ము. నేం చెప్పిందిమాత్రం నిజమే."

"నాకు తెలీదు అనుకోక ! అముష్టిపిల్ల నీచెల్లెలే ! అబద్ధాలు ఎందుకు చెప్తావు నాతో!" అని అన్నాడు వెంకన్న మహా తెలిసినవాడిలాగ. ఈమాటలతో లక్షి మోసపోయింది. నిజంగా వెంకన్నకు వాళ్లిద్దరు అక్కచెల్లెళ్లు అని తెలుసు నేమో అని అనుకొంది.

"నీకెలా తెలుసు ఈసంగతి" అంది లక్షి నవ్వుతూ.

"నాకు తెలుసులే!" అన్నాడు గర్వంగా. "అయితే ఆపిల్ల ముష్టియెత్తుకుంటుందేం! నీకు మల్లే......"

చాలాసార్లు చెప్పిచూచా దానికి. 'హాయిగా నలుగుర్తో తిరిగితే సరదాగా ఉంటుంది. నాలుగు డబ్బులు చిక్కు తుంది' అంటే వింటేగా అది' 'ఛీ! వెధవబతుకు. అదీ ఒక బతుకేనా?' అని అంటుంది.


3 మాసములలో ఇంగ్లీషు నేర్చుకోవచ్చు

ఆనంద ఆంగ్ల భాషాబోధిని

728 పేజీలు    16 నిండు చిత్రముల పేజీలు

తెనుగుతెలిసిన మీరు స్వయముగ మూడు మాసములలో ఆంగ్లమును వ్రాయను, చదువను మాట్లాడను నేర్చుకొనగలరు.




వ్రాత, ఉచ్చారణ అన్నీ స్వయముగ మీకు సావకాశము గల సమయములందు దినమున కొక గంటవంతున చదువుచు నేర్చుకొనగలరు. ఈ దినములందు ఆంగ్లపరిచయ మవసరము. అవకాశమున్న సమయమున యిటు లుండరాదు. ఒక మహాభాష నింతసులభముగ తెలుపగల 728 పేజీలగ్రంధమేది? ఆనంద ఆంగ్ల భాషాబోధిని.

నేడే యీ గ్రంథమును తెప్పించి ప్రారంభించి భాషా పరిచయము కలిగించుకొనుడు.

గ్రంథము వెల 4 రూపాయలు.    పోస్టేజి వేరు.

ఆనందబోధిని ఆఫీసు,

నెం. 6, లాయర్ చిన్నతంబిమొదలి వీధి, మదరాసు.

"ఆపిల్లపేరు?" అని అడిగాడు వెంకన్న. "సుబ్బి" అని చెప్పింది లక్షి.

"నాకు దాన్ని........" అని చెప్పబోతుంటే లక్షి అందుకుంది.

"ఓహో! అయితే ఇంకనన్నుమర్చిపోతావన్నమాట!"

"అబ్బే లేదులే! ఒక్కరాత్రికిమాత్రమే. దాన్ని ఎలాగయినా ఒప్పిస్తూ కావలిస్తే నీకూ, దానికీకూడ డబ్బిస్తాను"

"బాబోయి! నిన్ను నేను విడువలేను" అంటూ వెంకన్నని గట్టిగా కౌగలించుకొంది.

"ఒక్కరాత్రికే లెద్దూ! మంచిదానివి కదూ నీవు! కుదిర్చిపెట్టవూ?" అని బతిమాలాడు వెంకన్న. చాలా కష్టం మీద ఒప్పించగలిగాడు. మర్నాడు రాత్రి 12 గంటలకు గుడిసెలో సుబ్బి ఒంటరిగా నిద్రపోతూవుంటుందని అప్పుడు రమ్మని చెప్పింది లక్షి. వెంకన్న సమ్మతించాడు.

మర్నాడురాత్రి 12 గంటలకు వెళ్లాడు వెంకన్న. సుబ్బి గుడిసెలోపల ఒకమూల నిద్రపోతున్నాది. ఈసమయం చూసి లక్షి, వెంకన్నను లోపలికి పొమ్మని, తలుపు బయట బిగించింది.

లోపల గుడ్డిదీపం వెలుగుతున్నాది. తన కోరిక నెరవేర్చుకోగల్గుతున్నాను కదా అని సంతసించాడు వెంకన్న. మెల్లిగాపోయి సుబ్బిప్రక్కన కూర్చున్నాడు. ఆమె గుండ్రపు బుగ్గలపై ముద్దుపెట్టుకున్నాడు. సుబ్బి నిద్రపోతున్నాది గాఢంగా. "ఎంత అందంగా ఉన్నావు! సుబ్బీ!" అనుకొని ముద్దులవర్షం కురిపించాడు. మెల్లిగా తన చేతులు ఆమె నడుమును బిగించాయి. గట్టిగా ముద్దుపెట్టుకొన్నాడు. ఈసారి పూర్తిగా మెలుకవవచ్చింది. "ఎవరక్కడ"అని అరవబోయింది. కాని వెంకన్న నోరు మూసేశాడు. లేవబోయింది. కాని లాభం లేకపోయింది. వెంకన్న శరీరము, తన శరీరాన్ని నొక్కుతున్నాది. "ఇంతకుముందు ఒక రూపాయి నోటుతో తన్ను లోబఱచుకోదలచిన దుర్మార్గుడే" అని ఆ గుడ్డివెలుగులో గుర్తించింది. "అక్కా" అని అరవబోయింది కాని, అక్కకూడా, ఈ దుర్మార్గానికి, ఈ దుర్మార్గునికి సహాయపడి ఉంటుంది అని అనుకొనేటప్పటికి ఆమె హృదయము వెయ్యిముక్కలయింది. ప్రపంచమంత తనకళ్ల ముందు గిఱ్ఱున తిరుగుతున్నట్లనిపించింది. తన మానాన్ని భంగపరుస్తున్నాడని, ఆమె దుఃఖించింది. ఏపనిలో తనకి దుఃఖాన్ని కల్పిస్తున్నాడో, ఆపనిలోనే అతనికి హాయిని కల్పిస్తున్న భగవంతుణ్ణి దూషించింది.

ఆవేశంతో, ఎక్కడలేని బలంతో ఒక తన్ను తన్నింది వెంకన్నని. పోయి ఇంకొక మూలపడ్డాడు. లేచి బాగా దేహశుద్ధిచేసింది అతణ్ణి. చిన్నప్పుడే తల్లి తండ్రుల దగ్గరినుండి వేరుచేయబడ్డామని, ప్రక్కన ఉండే పట్టణం లోని ఒకమిల్లులో తలి తండ్రులు పనిచేసేవారని, ఆవేరు చేసినవాడు కూడా మిల్లులో పనిచేసేవాడని, వాడు తన అక్కని తెచ్చి ఈ ఊరిలో ఉంచుకొన్నాడని, తన్ను ఇంట్లో చాకిరిచేయడానికి తెచ్చాడని, వాళ్ళిద్దరిపేర్లు (అక్క, చెల్లెళ్ల పేర్లు) రంగి, రత్నం అని చెప్పి, పాపం అముషిపిల్ల (సుబ్బి; కాదు రత్నం) భోరుమని ఏడ్చింది. వెంకన్నకు తండ్రి పూర్వము రంగి, రత్నం అని చెల్లెళ్ళు ఉండేవాళ్లని, వాళ్ళు ఒకసారి సంతలో తప్పిపోయారని చెప్పినమాటలు జ్ఞాపకానికి వచ్చాయి. గుడిసె పరికించిచూచేటప్పటికి రత్నం వెళ్ళిపోయింది తలుపుతెఱచిఉంది. లక్షి లోపలికి వచ్చింది. "నీపేరు ఏం పేరు! రంగి కదూ!" అని గర్జించాడు వెంకన్న దాని గొంతుపట్టుకొని. అంతా ఒప్పుకొంది అది; తన చెల్లెలు పేరు రత్నం అని కూడా చెప్పింది. వెంకన్న తనఅన్న అని తెలిసికొని దుఃఖించింది. ఇద్దరు, రత్నంపోయిన వేపు పరుగెత్తారు. కనుచూపుమేరలోఉన్న బావి రత్నాన్ని బలిగొంది. ఇద్దరుపోయి "చెల్లెలా" అని ఊరికారు బావిలోకి.

* * * *

తెల్లవారింది బావిచుట్టూ జనం మూగిఉన్నారు. బావిలోపల మూడు శవాలు తేలివుంది. వెంకన్నపెదిమలు, రత్నాన్ని ముద్దుపెట్టుకొంటున్నాయి "ఎంత అందంగా ఉన్నావు చెల్లీ!" అంటూ.

